# పొడుపు కథలు

సేకరణ: శ్రీనివాసరావు అయినాపురపు.

1. నిన్న ఏమిటో, నేడు ఏమిటో, రేపు ఏమిటో తెలుపు చక్కని బొమ్మ!
మాసానికి ఒకపరి మారిపోయే బొమ్మ!!
పండుగైనా, పబ్బమైనా తెలిపేటి బొమ్మ!
గోడకు కొట్టినా గొంతెత్తని బొమ్మ!!
ఏమిటది?

2. ఒంటి కంటి పిట్ట - ఒయ్యారి పిట్ట;
రెక్కలేని పిట్ట - చక్కనైన పిట్ట;
పీకనొక్కగానే ప్రాణము వచ్చే పిట్ట;
ప్రాణమున్నప్పుడు వెలుగుజిమ్ము పిట్ట;
అంధకారమందు అవసరమగునట;
ఏమిటది?

3. నీ వెంటే ఉంటాను - నిన్ను వీడి పోలేను;
ఉదయము పూట నేను - నిన్ను మించిపోతాను;
మధ్యాహ్నానికి మరుగుజ్జునౌతాను;
సాయంత్రానికి మళ్ళీ ఉదయపు పోకడే;
వెలుగు నాకు ప్రాణం -పెరుగడం తరుగడం సర్వసామాన్యం;
ఎవరు నేను?

4. మెడలో వేలాడుతాను - గొలుసును గాను;
అప్పుడప్పుడు చెవులలో దూరి శబ్దాలు చేస్తాను - శ్రవణ యంత్రాన్ని గాను;
నేను లేకుండా వీరి వృత్తి పూటైనా గడవదు - గనులలో పనిచేసే కార్మికుని గాను;
వక్షస్థలాన్ని ముద్దాడు తుంటాను - లాకెట్‌ను గాను.
హృదయ లయను గమనిస్తాను - లయ తప్పితే తెలియజేస్తాను.
నేనెవరిని?

సమాధానములు పంపుటకు ఆఖరు తేదీ డిశంబరు 15. మీ సమాధానములను క్రింది చిరునామాకు ఉత్తరము ద్వారాగాని, **e-mail** ద్వారాగాని పంపవచ్చు.

Mailing Address: **Editor, Sanghamitra, 12450 Lyric Ct. Saint Louis, MO 63146.**
**e-mail : susri@sanghamitra.org**